జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా ప్రజలకు బుధవారం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనల ద్వారా విశ్వ మానవాళికి తెలియజేశారని తెలిపారు. క్రీస్తు అనుసరించిన మార్గం ఎంతో ఆదర్శమన్నారు. ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని క్రైస్తవ సోదర, సోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు.

డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా

విద్యార్థులు ఐక్యంగా పోరాడాలి

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యాన ర్యాలీ

ప్రజాశక్తి - పెనుగొండ

విద్యార్థులు, యువత భవిష్యత్తును నిర్వీర్యం చేసే డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువజనులు, ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్‌వివిఎస్.శర్మ పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా డ్రగ్స్ మాఫియా చేతుల్లో అమరుడైన నెల్లూరు జిల్లా డివైఎఫ్ఐ మాజీ నాయకుడు, ప్రజా కళాకారుడు కె.పెంచలయ్య మృతికి నిరసనగా బుధవారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెనుగొండలో వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు డ్రగ్స్ గంజాయి మాఫియాను అరికట్టాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత విద్యార్థులు ఎస్‌వికెపి కళాశాల నుంచి కన్యకాపరమేశ్వరి గుడి, గాంధీ బొమ్మల సెంటర్ మీదుగా చెరుకువాడ రాజీవ్ గాంధీ పార్క్ వరకూ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ పెనుగొండ మండల కమిటీ నాయకులు ఎస్.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. అనంతరం ఈశ్వర్, శర్మ మాట్లాడుతూ సమాజ వ్యతిరేకులు, ప్రగతి నిరోధక రాజకీయ శక్తులు, డ్రగ్స్ మాఫియా, ముఠాలుగా ఏర్పడి పట్టణాల నుంచి పల్లెల వరకు విస్తరించి యువతను పెడదోవ పట్టిస్తున్నాయని తెలిపారు. దీనికి తోడు రోజురోజుకూ పెరుగుతున్న నిరుద్యోగ సమస్యలతో యువతలో ఈ పెడ ధోరణులకు కారణం అవుతుందని తెలిపారు. సమ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర వహించాల్సిన విద్యార్థులు, యువత డ్రగ్స్, గంజాయి మహమ్మారికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఐక్యంగా ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో అమరుడైన పెంచలయ్య మృతి చెంది దాదాపు నెల కావస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్, హోంమంత్రి అనిత ఇప్పటి వరకూ కనీసం పెంచలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించకపోవడం శోచనీయమని అన్నారు. తక్షణం ప్రభుత్వం పెంచలయ్య కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం, ఆయన భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకులు జి.గణేష్, షేక్ ఖలీఫ్, ఎస్.దుర్గా ప్రసాద్, బి.లోకేష్, కె.ప్రమోద్, భరణిరాజు, కె.మణికంఠ స్వామి, కె.రాఘేష్‌కుమార్, బి.మణికంఠ, డివైఎఫ్ఐ మాజీ నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, పి.రామారావు పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నేతలు, విద్యార్థులు

క్రిస్మస్‌కు చర్చిలు ముస్తాబు

ప్రజాశక్తి - నరసాపురం

క్రిస్మస్‌ను పురస్కరించుకొని పట్టణంలోని 216 జాతీయ రహదారిని అనుకుని ఉన్న లూథరన్ చర్చిను విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ పురాతన కట్టడం చుట్టూ రంగురంగుల విద్యుద్దీపాలు, భారీ నక్షత్రాలు, సీరియల్ లైట్లతో చేసే అలంకరణ పట్టణానికే ప్రత్యేక శోభ ఇస్తోంది. ఈ అలంకరణలు పండుగ గొప్పతనాన్ని చాటుతున్నాయి. నెటిజన్లు తమ ఫోన్లలో సెల్ఫీలు తీసుకుంటూ పండుగ వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు.

విద్యుత్ కాంతులతో ముస్తాబైన లూథరన్ చర్చి

పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

పర్యావరణ హితమైన పరిశ్రమల స్థాపనకు నూతన పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. రానున్న రోజుల్లో జిల్లా అభివృద్ధికి పరిశ్రమలు కీలకపాత్ర పోషించాలన్నారు. నూతన పరిశ్రమల స్థాపనకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ నాగరాణి అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, ఆక్వా రంగాల్లో అభివృద్ధి సంతృప్తికరంగానే ఉందని, పారిశ్రామిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనేక మంది పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారని, నూతన పరిశ్రమల స్థాపనకు అనుమతులు, బ్యాంకు రుణాలు మంజూరు, మౌలిక వసతుల కల్పనలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ భూములు అందుబాటులో లేవని, సాధ్యమైనంత వరకూ నూతన పారిశ్రామికవేత్తలు సంబంధిత భూ యజమానుల భాగస్వామ్యంతో ఆలోచన చేయాలని తెలిపారు. ఈ నెల 9 నుంచి 24వ తేదీ వరకూ వివిధ శాఖల అనుమతుల కోసం 1,117 దరఖాస్తులు ఉండగా 916 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, నిర్ణీత గడువులోగా మరో 201 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందని తెలిపారు. మిగిలిన అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలు స్థాపించిన ఎంఎస్ఎంఇలకు జనరల్ కేటగిరిలో పది మందికి రూ.22,66,739లు, ఒబిసి క్యాటగిరిలో ఇద్దరికి రూ.3,28,790 ఇన్సెంటివ్‌ను మంజూరు చేయడం జరిగిందన్నారు. పిఎంఇజిపి పథకం కింద యూనిట్ల స్థాపన మంజూరుకు 112 దరఖాస్తులను బ్యాంకులకు పంపారని, 104 దరఖాస్తులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 300 యూనిట్లను స్థాపించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, నాబార్డు డిడిఎం ఎల్.నిషాంత్‌చంద్ర, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ స్వాతి, పర్యావరణ శాఖ సహాయ ఇంజినీర్ సంధ్య డయానా, ఎల్‌డిఎం.నాగేంద్రప్రసాద్, జిల్లా లేబర్ ఆఫీసర్ ఎ.లక్ష్మి, ఫిషరీస్ డిఒ వివేక్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

వైసిపి హయాంలో దళిత ప్రాంతాల అభివృద్ధి శూన్యం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు

బల్లిపాడులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

వైసిపి ఐదేళ్ల పాలనలో దళిత ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని జల వనరుల శాఖా మంత్రి రామానాయుడు తెలిపారు. బల్లిపాడు గ్రామంలో రూ.88.80 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో దళిత ప్రాంతాల అభివృద్ధిని, సంక్షేమాన్ని పట్టించుకోలేదని, కనీసం ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులతో లక్ష రూపాయల అభివృద్ధి పని జరగలేదని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లు నియోజకవర్గం మొత్తం మీద రూ.140 కోట్ల వరకూ ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నేడు మళ్లీ కూటమి ప్రభుత్వంలో పనులు జరుగుతున్నాయని పనిచేసే ప్రభుత్వానికి, పనికిమాలిన ప్రభుత్వానికి ఇదే నిదర్శనం అన్నారు. అనంతరం బల్లిపాడులో రూ.68.80 లక్షలతో తాగునీటి సరఫరా పథకం పనులకు, రూ.5 లక్షలతో ఇంటర్నల్ సిమెంట్ రోడ్లకు, రూ.20 లక్షలతో సోలార్ పోల్స్ పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ చిన్న గ్రామమైన బల్లిపాడులో ఏడాదిన్నర కాలంలో రూ.2.54 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నమట్ల కబర్ధి, ఎర్రంశెట్టి పద్మారావు, తుల రామలింగేశ్వరరావు, పాములు రజనీకుమార్, కె.అయ్యప్ప నాయుడు, కలిదిండి రామచంద్ర రాజు, అందె కోటి వీరభద్రం పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టానికి తూట్లు

ప్రజా సంఘాల ఆధ్వర్యాన

విబి జి ఆర్ఎంఎం జి ప్రతులు దహనం

ప్రజాశక్తి - వీరవాసరం

కేంద్ర ప్రభుత్వం అడ్డుగోలుగా తీసుకొచ్చిన విబి జి ఆర్ఎంఎం జి ప్రతులను ప్రజాసంఘాల ఆధ్వర్యాన వీరవాసరంలో బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జుత్తిగ నరసింహమూర్తి, సిఐటియు జిల్లా నాయకులు ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చి, ప్రజల సంక్షేమాన్ని పక్కన బెట్టి ఈ చట్టాన్ని నీరు కార్చే విధంగా మార్పులు చేయడం సరికాదని తెలిపారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించడానికి దోహదపడిన ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి విబి జి ఆర్ఎంజిగా పేరు మార్చడమే కాకుండా ప్రజల హక్కుగా ఉన్న పని హక్కుకు తూట్లు పొడిచిందన్నారు. ఎప్పుడు పని కావాలని అడిగితే అప్పుడు పని కల్పించే బాధ్యత నుంచి, పని చూపించలేకపోతే నష్టపరిహారం ఇవ్వాల్సిన బాధ్యత నుంచి తప్పుకుని కేంద్ర ప్రభుత్వం మాయ మాటలు చెబుతోందని అన్నారు. పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యతతో నిర్వహించాల్సిన ఈ చట్టాన్ని రాష్ట్రాల నెత్తిన రుద్దడం దారుణమని అన్నారు. ప్రజా దర్బార్‌లో ప్రజలను సమీకరించి ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదని తెలిపారు. దీనిపై మాట్లాడాల్సిన రాష్ట్ర పాలకులు తేలు కుట్టిన దొంగల్లా ఉన్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బుర్ర అలమహారాజు, సిఐటియు నాయకులు కొత్తల సత్తిబాబు, చేతి వృత్తిదారుల సంఘం నాయకులు యండమూరి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

విబి జి ఆర్ఎంఎం జి ప్రతులను దహనం చేస్తున్న నేతలు

జవాన్ మృతికి ఎంఎల్ఎ పితాని సంతాపం

ప్రజాశక్తి - పెనుమంట్ర

దేశ రక్షణలో భాగంగా శిక్షణ పొందుతూ జవాన్ రాజశేఖర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అన్నారు. రాజశేఖర్ భౌతికకాయానికి నివాళులర్పించారు. అతని కుటుంబానికి సానుభూతి తెలిపి, ప్రభుత్వం కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

రాజశేఖర్ భౌతికకాయం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

కనకరత్నమాలకు అంతర్జాతీయ ఎక్స్‌లెన్స్ అవార్డు

ప్రజాశక్తి - ఆచంట

భీమలాపురం గ్రామానికి చెందిన ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ కొత్త కనకరత్నమాల వెంకటేశ్వర్లుకు అంతర్జాతీయ ఎక్స్‌లెన్స్ అవార్డు వరించింది. విశాఖపట్నం హుడా చిల్లన్ ఏరియాలో జరిగిన వాకర్స్ అంతర్జాతీయ 34వ వార్షిక కన్వెన్షన్లో కనకరత్నమాలకు వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎం.ప్రభావతి ఈ అవార్డు ప్రదానం చేశారు. 2025లో ఆమె చేసిన అనేక సేవా కార్యక్రమాలకు గాను ఈ అవార్డు సాధించినట్లు తెలిపారు. కనకరత్నమాల వెంకటేశ్వర్లుకు అవార్డు రావడం పట్ల ఇంటర్నేషనల్ వాకర్స్ ప్రముఖులు, విశాఖ పట్టణ పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చీ అభినందనలు తెలిపారు. భీమలాపురం వాకర్స్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

అవార్డు అందుకుంటున్న కనకరత్నమాల

మొంథా బాధితులకు సాయం పంపిణీలో గందరగోళం

నిర్వాహకుల తీరుపై నిరసనలు

ప్రజాశక్తి - నరసాపురం

మొంథా తుపాన్ బాధితులకు సాయం అందించేందుకు బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గందరగోళం ఏర్పడింది. ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్‌ను వేదికపై ఆహ్వానించి సన్మానించడంపై వైసిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నిర్వాహకులతో వాగ్వివాదానికిదిగి కార్యక్రమం నుంచి వెనుదిరిగారు. పట్టణంలోని అంబేద్కర్ భవనంలో మొంథా తుపాన్ బాధితుల కోసం స్వచ్ఛంద సంస్థ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో నియోజకవర్గంలోని 2500 కుటుంబాలను ఎంపిక చేశారు. ఒక్కొక్కరికీ రూ.2,500 చొప్పున నగదు సహాయం అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎంఎల్ఎ నాయకర్‌తో పాటు ఛైర్‌పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ, వైసిపికి చెందిన పలువురు కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ముందుగా ఎంఎల్ఎ నాయకర్‌ను వేదికపైకి పిలిచి సన్మానించడంపై కింద కూర్చున్న వైసిపి నాయకులు అభ్యంతరం తెలిపారు. వారిని స్టేజి పైకి ఆహ్వానించకపోవడంపై మున్సిపల్ ఛైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకట రమణ, మాజీ ఎంబిసి కార్పొరేషన్ ఛైర్మన్ పెండ్ర వీరన్న, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కామన నాగిని తదితరులు నిరసిస్తూ బయటకు వెళ్లిపోయారు. దీంతో నాయకర్ నిర్వాహకులతో చర్చించారు. తనకు లబ్ధిదారుల ఎంపిక, ఇతర వివరాలు ఎందుకు తెలియజేయలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటు వైసిపి నాయకులు కూడా నిర్వాహకులతో వాగ్వివాదానికి దిగడంతో గందరగోళం ఏర్పడింది. చివరికి బొమ్మిడి నాయకర్ బాధితులకు పరిహారం అందించారు.


నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ నాయకర్

రూట్స్‌లో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - తణుకు

క్రీస్తు జననంతో ఈ లోకానికి రక్షణ మార్గం ఏర్పడిందని పాస్టర్ సిస్టర్ కె.జాయ్ అన్నారు. బుధవారం స్థానిక రూట్స్ స్కూల్ ఆఫ్ ఎసెన్షియల్ ఫ్యాకల్టీస్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులతో రూపొందించిన శాంటాక్లాజ్ వంటి వివిధ వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పిల్లలు ఎరుపు రంగు దుస్తులు ధరించి ఆటపాటలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్‌కె.త్రిపాఠి, విద్యాకాంత్, ఎన్.సుధాకర్‌వర్మ, ప్రిన్సిపల్ టి.సంధ్య, డి.పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూట్స్ స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

యుటిఎఫ్ పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - నరసాపురం

యుటిఎఫ్ నరసాపురం పట్టణ శాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం రాత్రి ఎస్ఆర్ పోలిశెట్టి హోమ్ వద్ద ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.మాణిక్యాలరావు, గౌరవ అధ్యక్షుడిగా వైబి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్‌వి.చంద్రకుమార్, ట్రెజరర్‌గా ఎం.సుధీర్‌బాబు, సహ అధ్యక్షురాలు బి.సూర్యకుమారి, సహాధ్యక్షులు కె.జగ్గరాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎంఎల్‌సి గోపీమూర్తి నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా గోపీమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలతో పాటు కార్మిక కర్షక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ముఖ్యంగా యుటిఎఫ్ అభివృద్ధికి పాటుపడాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉపాధ్యాయ ఉద్యమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి గోపీమూర్తి

'సర్వజన'లో సగం.. సగం..!

ఏలూరు సర్వజన ఆసుపత్రిలో సమస్యలు తిష్ట

నేటికీ డిఆర్ ఎక్స్‌రే మిషన్ ఏర్పాటు చేయని దుస్థితి

పాత ఎక్స్‌రే మిషన్‌తో సిబ్బంది తంటాలు.. రోగులకు ఇక్కట్లు

మెడికల్ కాలేజీ ప్రారంభమై మూడేళ్లు గడుస్తున్నా అభివృద్ధి శూన్యం

ఖాళీగా ఉన్న 49 డాక్టర్ పోస్టులు

కేన్సర్, న్యూరాలజీ రోగుల కష్టాలు వర్ణనాతీతం



ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏలూరు సర్వజన ఆసుపత్రిలో సమస్యలకు మోక్షం ఎప్పటికి దొరుకుతుందో అర్థం కాని పరిస్థితి. మెడికల్ కాలేజీ ప్రారంభమై మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ సరిపడా వైద్యులుగాని, సిబ్బందిగాని, అధునాతన పరికరాలుగాని లేకుండాపోయాయి. దీంతో అక్కడ పని చేసే వైద్యులు, సిబ్బందిపై తీవ్రమైన పనిభారం పడుతోంది. సర్వజన ఆసుపత్రిలోని సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు సరైన కృషి చేయడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి జిల్లాకు తలమానికంగా ఉండాల్సిన ఏలూరు సర్వజన ఆసుపత్రి అరకొర వసతులతో కూనరిల్లుతోంది. జిల్లా నలుమూలల నుంచి ప్రతిరోజూ వెయ్యికిపైగా రోగులు ఇక్కడకు వస్తుంటారు. 300కుపైగా ఇన్ పేషెంట్ బెడ్స్ ఉన్నాయి. జిల్లా ఆసుపత్రిగా ఉన్నప్పుడు అద్భుత సేవలందించగా, బోధనా ఆసుపత్రిగా మారిన తర్వాత పరిస్థితి ఘోరంగా తయారైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏలూరు మెడికల్ కాలేజీకి సంబంధించి వివిధ విభాగాల్లో ప్రొఫెసర్లు 26 మంది, అసోసియేట్ ప్రొఫెసర్లు 48 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 69 మంది మొత్తం 143 మంది ఉండాలి. కేవలం 94 మంది మాత్రమే పని చేస్తున్నారు. 49 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యంగా న్యూరాలజీ, న్యూరో సర్జరీ, నెఫ్రాలజీ, యూరాలజీ విభాగాల్లో వైద్యులే లేకుండాపోయారు. కేన్సర్‌కు సంబంధించిన సర్జికల్ అంకాలజీ, మెడికల్ అంకాలజీ, రేడియేషన్ అంకాలజీ విభాగంలోనూ వైద్యులు లేరు. గుండె సంబంధిత వైద్యులు లేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుత పరిస్థితుల్లో కేన్సర్, గుండె, కిడ్నీ, న్యూరో సమస్యలే ఎక్కువగా జనాన్ని బాధిస్తున్నాయి. అటువంటి చికిత్సకు సంబంధించిన వైద్యులు లేకపోతే రోగుల పరిస్థితి ఏమిటనే ఆలోచన ప్రభుత్వానికి లేకుండాపోయింది. పేరుకే మెడికల్ కాలేజీగాని వసతులు లేని పరిస్థితి ఉంది. పీడియాట్రిక్ విభాగానికి సంబంధించి ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు ఉండాలి. అయితే ఒక్కరూ లేకుండాపోయారు. నర్సింగ్ సిబ్బంది సైతం 200 మందికిపైగా ఉండాల్సి ఉండగా 60 శాతం మాత్రమే ఉన్నారు. ప్రతి విభాగంలోనూ వైద్యులు, సిబ్బంది కొరత వేధిస్తోంది. దీంతో రోగులకు సరైన వైద్యం అందని పరిస్థితి. దీంతో చిన్నపాటి కేసులను సైతం విజయవాడ రిఫర్ చేసేస్తూ ఇక్కడి వైద్యులు చేతులు దులుపుకుంటున్నారు. పూర్తిస్థాయిలో వైద్యం అందించాల్సిన బోధనా ఆసుపత్రి కాస్తా, రిఫరల్ ఆసుపత్రిగా మారిపోయింది. ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పారిశుధ్యం వంటి వాటిపై మాట్లాడుతున్నారే తప్ప వైద్యులు, సిబ్బంది కొరతపై మాత్రం నోరువిప్పడం లేదు. వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చేస్తేనే ఏలూరు సర్వజన ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యం అందే పరిస్థితి ఉంటుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు.

నేటికీ పాత ఎక్స్‌రే మిషన్‌తోనే కాలక్షేపం

జిల్లా ఆసుపత్రి నుంచి సర్వజన ఆసుపత్రిగా మారినప్పటికీ పాత ఎక్స్‌రే మిషన్లతోనే కాలం గడిపేస్తున్న పరిస్థితి. దీంతో రోగుల అవస్థలు వర్ణనాతీతం. ఎక్స్‌రేకు సంబంధించి అధునాతన పరికరాలు డిఆర్ (డైరెక్ట్ రేడియోగ్రఫీ) సిస్టమ్ వచ్చినప్పటికీ ఏలూరు సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేయలేదు. తణుకు ప్రభుత్వాసుపత్రిలో డిఆర్ సిస్టిమ్ ఆధారంగా ఎక్స్‌రే తీస్తున్నారు. ఏలూరు బోధనా ఆసుపత్రిలో మాత్రం ఏర్పాటు చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. జిల్లా ఆసుపత్రిగా ఉన్నప్పుడు ఉన్న ఎక్స్‌రే మిషన్‌తోనే ఇప్పటికీ ఎక్స్‌రేలు తీస్తున్నారు. దీంతో సమయం ఎక్కువ తీసుకుంటుంది. తరచూ ఎక్స్‌రే మిషన్ మరమ్మతులకు గురవ్వడంతో సిబ్బందితోపాటు రోగులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిఆర్ ఎక్స్‌రే మిషన్ ఏర్పాటు చేస్తే ఎక్స్‌రే తీసిన వెంటనే డాక్టర్‌కు నేరుగా చేరుతుంది. దీంతో వెంటనే ఎక్స్‌రే చూసి వైద్యులు మందులు రాసే అవకాశం ఉంటుంది. అటువంటి పరిస్థితి సర్వజన ఆసుపత్రిలో లేకుండాపోయింది. ప్రతిరోజూ సర్వజన ఆసుపత్రిలో 150 నుంచి 170 వరకూ ఎక్స్‌రేలు తీస్తున్నారు. అధునాతన డిఆర్ ఎక్స్‌రే మిషన్ ఉంటే రోగులకు ఎంతగానో మేలు జరుగుతుంది. అంతేకాకుండా ఎక్స్‌రే విభాగంలో పది మంది సిబ్బంది పని చేయాల్సి ఉండగా ఆరుగురు మాత్రమే ఉన్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కీలకమైన ఎక్స్‌రే విభాగంపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాలని రోగులు కోరుతున్నారు.

త్రోబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు

అనాకోడేరు ఉపాధ్యాయినుల ఎంపిక

ప్రజాశక్తి - భీమవరం టౌన్

త్రోబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు అనాకోడేరు హైస్కూల్ నుంచి ఎంపికైన ఉపాధ్యాయినులను హైస్కూల్ ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు. ఉపాధ్యాయుల క్రీడా పోటీల్లో భాగంగా త్రోబాల్ టీంలో ఆడి రాష్ట్రస్థాయికి ఎంపికైన అనాకోడేరు డిఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని ఎస్.మావుళ్లమ్మ, హిందీ ఉపాధ్యాయిని కె.గిరిజా రమాదేవిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీసూర్య భగవాన్‌రాజు అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని, పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయినులను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మహిళా ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం సాధించడానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ వారికి పుష్ప గుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రథమ సహాయకులు రేపాక వెంకన్న బాబు, ఉపాధ్యాయులు కెవివి.సాగరరాజు, కె.రాజేష్ కుమార్ రాజు, జిఎస్.విజయలక్ష్మి, సిహెచ్.శ్రీనివాస్, విఆర్ఎన్ఎస్ఎన్.మూర్తి, తదితర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఎంపికైన ఉపాధ్యాయినులను అభినందిస్తున్న యాజమాన్యం

పత్రికారంగంలో 'ప్రజాశక్తి'ది ప్రత్యేక స్థానం

క్యాలెండర్ ఆవిష్కరణలో సర్పంచి అల్లం పద్మావతి సూర్యప్రకాష్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సర్పంచి

ప్రజాశక్తి - ఆచంట
పత్రికా రంగంలో ప్రజాశక్తికి ప్రత్యేక స్థానమని సర్పంచి అల్లం పద్మావతి సూర్యప్రకాష్ అన్నారు. బుధవారం కరుగోరుమిల్లి పంచాయతీ కార్యాలయం వద్ద 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సర్పంచి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026 నూతన క్యాలెండర్ ఎంతో ఆకర్షణీయంగా, అద్భుతంగా రూపొందించారని ప్రశంసించారు. ప్రజలతో అవగాహన కల్పించడంలో, సమాజ హిత కార్యక్రమాలకు దోహదపడేలా క్యాలెండర్ ఉండడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి రిపోర్టర్ పి.మోహన్ రావు, సిబిఐయు మండల కన్వీనర్ బండి రంగారావు, టిడిపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు, సలాది పెద్దిరాజు, కాంపాటి నాగరాజు, వెంకటస్వామి, కనకదుర్గ పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

వైద్యాధికారి ఎం.మాధురి

ప్రజాశక్తి - నరసాపురం
మండలంలోని ఎల్బి చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 13 గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని వైద్యాధికారి ఎం.మాధురి బుధవారం తెలిపారు. ఈనెల 21 నుండి 23 వరకు బడ్డీల్లో పిల్లలకు బూత్‌లు, ఇంటింటికీ తిరిగి చుక్కలు వేశారు. పిహెచ్‌సి పరిధిలో లక్ష్యానికి మించి 4,392(101.5 శాతం) మంది బాలలకు పోలియో చుక్కలు వేసినట్లు వెల్లడించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సిబ్బందిని ఆమె అభినందించారు.

క్రిస్మస్ విందుకు శ్రీదేవి ట్రస్ట్ సాయం

ప్రజాశక్తి - కాళ్ల
క్రిస్మస్ వేడుకల్లో నిర్వహించే ప్రేమ విందుకు దాట్ల శ్రీదేవి ట్రస్ట్ అధినేత డాక్టర్ దాట్ల వెంకట రామరాజు సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. కాళ్లకూరు గ్రామంలో సాగర్ల పేటలో ఉన్న చర్చికి క్రిస్మస్ ఆరాధనలో 500 మందికి ప్రేమ విందు నిమిత్తం దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ దాట్ల వెంకటరామరాజు ముందుకు వచ్చారు. 700 లీటర్ల ఆర్వో వాటర్ నీటిని బుధవారం అందించారు.

స్వర్ణాంధ్రలో వర్క్‌షాప్

ప్రజాశక్తి - నరసాపురం
మండలంలోని సీతారామపురం గ్రామంలోని స్థానిక స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్) కళాశాలలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్(ఎఐఎంఎల్) విభాగం ఆధ్వర్యాన అకాడమిక్ అండ్ టెక్నికల్ సెషన్ ఆన్ ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ మీద వన్ డే వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులకు ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ వాటి ప్రాముఖ్యత, ఉపయోగాలు వంటి అంశాల మీద రిసోర్స్ పర్సన్ ఖాజా మొయిద్దీన్ మహమ్మద్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కెవి.నరసింహస్వామి, ట్రెజరర్ కె.వెంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.గోపీచంద్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

రంగసాయికి పరామర్శ

ప్రజాశక్తి - భీమవరం టౌన్
నిత్యం సమాజసేవలో మెలిగే వ్యక్తి రంగసాయి అని, ఆయన ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. భీమవరం నరసయ్య అగ్రహారంలో బుధవారం సంఘ సేవకులు, క్షీరాభిషేకం కన్వీనర్ చెరుకువాడ రంగసాయిని ఎంఎల్ఎ పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్‌లో గుండె ఆపరేషన్ చేయించుకుని భీమవరం వచ్చారు. త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా జరుపుకొనే పండుగ క్రిస్మస్

ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ

ప్రజాశక్తి - తణుకు
ప్రపంచవ్యాప్తంగా జరుపుకొనే పండుగ క్రిస్మస్ అని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తణుకు నియోజకవర్గంలోని సుమారు 470 మంది పాస్టర్లు, చర్చిలకు కేకులను బహుకరించి మాట్లాడారు. ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో నడుచుకుంటూ, ఆయన బోధనలు ఆచరిస్తూ రాబోయే నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబం వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.
క్రైస్తవ బోధనలు అందరికీ ఆదర్శమని మాంటిస్సోరి స్కూల్, జూనియర్ కాలేజ్ డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు అన్నారు. బుధవారం స్థానిక మాంటిస్సోరి స్కూల్, జూనియర్ కాలేజ్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ. జ్ఞానమణి మాట్లాడారు. అనంతరం శాంతాక్లాజ్ వేషధారులతో పాటు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జూనియర్ కాలేజ్ అకడమిక్ డైరెక్టర్ పువ్వాడ కిషోర్, హెచ్ఎం ఎ.లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
కాళ్ల : క్రీస్తు బోధనలు, సందేశం యావత్ ప్రపంచానికి అనుసరణీయమని ముఖ్య వక్త పి.వి.ఎస్.లాజరస్ పిలుపునిచ్చారు. మండలకేంద్రమైన కాళ్లలో బేతేలు ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నెలరోజులుగా పెద్ద ఎత్తున క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తూ, ఏసుక్రీస్తు బోధనలు అనుసరిస్తూ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని సమాజంలోని సేవకులందరూ ఆనందంగా, సంతోషంగా ఉండాలన్నారు. సంఘ కాపరి వంటాబత్తిన జాన్ కెనడీ మాట్లాడుతూ బేతేలు ప్రార్థన మందిరాన్ని పాస్టర్ వంటాబత్తిన కృపాదానం, గ్రేస్ మాణిక్యంలు 51 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన మందిరంలో ప్రతి ఏటా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రతి కుటుంబంపైనా ఉండాలన్నారు. ఈక్రమంలో చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. యోకోబు, మరియమ్మ, గొల్లలు, జ్ఞానులు, గాబ్రేయాలు, దేవదూత, శాంత క్లాజ్ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులకు బహుమతులు అందజేశారు. కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. వచ్చిన వారందరికీ ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాళ్ల ఎంపిటిసి పాపోలు సత్యవతి, పాస్టర్లు పోతుల డేవిడ్ జాన్, బి.పురుషోత్తం, వర్షిప్ లీడర్ వి.రాజ్‌కుమార్, సంఘం పెద్దలు వి.అబ్రహం, కృపాబాయి, ప్రియాంక, బేతేలు క్వయర్ రేఖ, రవి పాల్గొన్నారు.
పెనుగొండ : స్థానిక కంబాలవారి వీధిలో గల భాష్యం పాఠశాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులంతా యేసుక్రీస్తు బోధనలను స్మరించుకుంటూ ప్రార్థనలు, యేసుక్రీస్తు జన్మ వృత్తాంతమును తెలుపు నాటికలు, నృత్యాలు, ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయన్నారు. శాంతా క్లాజ్ వేషధారణలో విద్యార్థులు చేసిన సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో హెచ్ఎం ఎన్వి.అప్పారావు మాట్లాడారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి, అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.
పెనుమంట్ర : క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నెగ్గిపూడి పంచాయతీ పరిధిలోని వనంపల్లి గ్రామం 9వ వార్డులో ఉన్న కోడ్ నెంబర్-230 అంగన్వాడీ కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిదవ వార్డ్ మెంబర్ కడలి జ్యోతి శ్రీనివాసరావు దంపతులు చిన్నారులతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. శాంతా క్యాప్‌లు ధరించిన చిన్నారులు పాటలు పాడుతూ, ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు, బెలూన్‌లు, బహుమతులు పంపిణీ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త దాసరి సావిత్రి, సహాయకురాలు జివివి.కుమారి, స్థానికులు పాల్గొని చిన్నారులను అభినందించారు.

ఘనంగా నారాయణరెడ్డి పుట్టినరోజు

శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నేతలు

ఉండి : ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎఆర్.ఫిష్ ప్రొడక్ట్స్ అధినేత, లయన్స్ క్లబ్ సభ్యులు ద్వారంపూడి నారాయణరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు టిడిపి నాయకుల ఆధ్వర్యాన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు మాట్లాడుతూ నారాయణరెడ్డి సేవా దృక్పథం కలవారని, ఉండిలోని కలిదిండి అబ్బాయి రాజు జన్మభూమి పార్క్ అభివృద్ధిలో సహకరించాలని కోరగానే తన వంతు సహకారం అందించి ఆయన సేవా దృక్పథాన్ని చాటారని కొనియాడారు. టిడిపి నాయకులు కర్రి శ్రీనివాస్, కరిమెరక చినబాబు, సారేపల్లి త్రిమూర్తులు, తక్కెళ్ల నరేష్ ఉన్నారు.

దుప్పట్లు, దోమ తెరలు పంపిణీ

పెనుమంట్ర : మండలంలోని మార్టేరు గ్రామానికి చెందిన అసిస్టి మినిస్ట్రీస్ తరుపున పలు మండలాల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు ఆ సంస్థ అధ్యక్షులు తానేటి ఏసురత్నం అన్నారు. బుధవారం తమ సంస్థ సేవలో భాగంగా మొగల్తూరులోని నిరుపేదల కాలనీలో ఉన్న సుమారు 50 నిరుపేద, నిరాశ్రయ కుటుంబాలకు రాత్రి సమయంలో దోమలతో, చలితో ఇబ్బంది పడకుండా దుప్పట్లు, దోమ తెరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అక్కడ కాలనీలోని పిల్లలకు బట్టలు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. తానేటి రత్న రోస్, తానేటి రోనాల్డ్ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం సరిజేత

ప్రజాశక్తి కథనానికి స్పందన

సరి చేసిన విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి - నరసాపురం
నరసాపురం ఏరియా ఆసుపత్రి నుంచి లక్ష్మణేశ్వరం గ్రామానికి వెళ్లే మార్గంలో వేములదీవి పంట కాలువను ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభం ఈదురుగాలులకు ఒరిగింది. ఈనెల 9వ తేదీన ప్రజాశక్తిలో ఒరిగిన విద్యుత్ స్తంభం..! పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షికన కథనం ప్రచురితమైనది. దీనిపై నరసాపురం విద్యుత్ ఇఇ కె.మధు కుమార్, ఎడిఎ రాజీవ్ ఆధ్వర్యాన సిబ్బంది బుధవారం విద్యుత్ స్తంభాన్ని సరిచేశారు.

ముగిసిన హస్తకళల ఎగ్జిబిషన్

నరసాపురం: మండలంలోని రుస్తుంబాద లేసు ట్రేడింగ్ సెంటర్లో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న హస్తకళల ఎగ్జిబిషన్ బుధవారం రాత్రితో ముగిసింది. చివరి రోజున పలు స్టాల్లోని లేసు, హస్తకళల వస్తువుల్ని కొనుగోలు చేసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున్న తరలివచ్చారు. దీంతో ట్రేడింగ్ ప్రాంగణం సందడిగా మారింది. ఇటు స్వర్ణాంధ్ర కళాశాలకు చెందిన విద్యార్థులు కూడా స్టాల్స్‌ను తిలకించేందుకు తరలివచ్చారు. స్టాలు ట్రేడింగ్ నిర్వాహకులు కలవకొలను తులసీ, రాకేశ్ శర్మలు పరివేక్షించారు. పలు వస్తువుల గురించి అవగాహన కల్పించారు.

ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలి

యూనియన్ బ్యాంక్ మేనేజర్ యార్లగడ్డ మధుబాబు

మొగల్తూరు: ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని యూనియన్ బ్యాంక్ మొగల్తూరు శాఖ మేనేజర్ యార్లగడ్డ మధుబాబు అన్నారు. మొగల్తూరులోని గాంధీ బొమ్మ సెంటర్‌లో సోను సూద్ బాడీ కేర్ జిమ్ అండ్ స్లిమ్ సెంటర్‌ను బుధవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిమ్ కోచ్ మెరిపే రాజు, ఎస్ఐ వై.నాగలక్ష్మి దూది మూర్తి రాజు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

సిఐ కాళీచరణ్‌ను సత్కరించిన మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు

భీమవరం టౌన్: సైబర్ నేరాలపై అవగాహన అవసరమని, మోసపూరిత మాటలు, మెసేజ్‌లకు రిప్లై ఇవ్వొద్దని రెండో పట్టణ సిఐ కాళీచరణ్ అన్నారు. మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యాన బుధవారం డిఎన్ఆర్ కళాశాల రోడ్డులోని తాడిమళ్ల వారి కాంప్లెక్స్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలలో చాలా మంది అమాయకులు చిక్కుకుంటున్నారని, ఎంతో మంది బాధితులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ రెచ్చిపోతున్నారని, ఎపిలో సగటున ప్రతి గంటకు రూ.8.54 లక్షలు దోచుకుంటున్నారన్నారు. క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కోకన్వీనర్ ఓలేటి శ్రీనివాస్ గుప్తా, పిఆర్ఓ భట్టిప్రోలు శ్రీనివాసరావు, కొప్పర్తి అప్పారావు, కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులతో నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలు ఈ మధ్యకాలంలో ఎక్కువయ్యాయన్నారు. ఇటీవలే భీమవరంలో ఒక వృద్ధ దంపతులు ఈ కోవలో చిక్కుకున్నారని, 10 రోజుల్లో రెండో పట్టణ సిఐ కాళీ చరణ్ వారి బృందం ఎంతో చాకచక్యంగా వ్యవహరించి, పట్టుకుని 90 శాతం క్యాష్ రికవరీ చేయడం గొప్ప విశేషమన్నారు. అనంతరం సిఐ కాళీ చరణ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో కారుమూరి సత్యనారాయణ, కోట్ల నాని, బంగారు ప్రసాద్, బొడ్డు వాసు, కంచర్ల భాస్కరరావు, కురిశెట్టి సతీష్, మానేపల్లి రవి చిన్నారావు, పులవర్తి రామకృష్ణ, తటవర్తి నారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

జీవితాలకు వెలుగు నిచ్చేది విద్య మాత్రమే

వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు

పాలకొల్లు : జీవితాలకు నిజమైన వెలుగును ఇవ్వగలిగేది విద్య మాత్రమేనని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. బుధవారం క్లబ్ తరపున సభ్యులు సమకూర్చిన మొత్తం నుండి పాలకొల్లు డిఎన్ఆర్ మహిళా కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న ఇద్దరు పేద విద్యార్థినులు రాయకుదురు గ్రామానికి చెందిన విశ్వనాథం జానకీదేవి, అడవిపాలెం గ్రామానికి చెందిన కంటంశెట్టి దుర్గాభవానిలకు పదివేల చొప్పున రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. దీర్ఘకాల వ్యాధితో బాధపడుతున్న రాజోలు గ్రామానికి చెందిన బోనం హాసిని అనే కళాశాల విద్యార్థినికి రూ.7 వేల విలువ చేసే మందులు అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, ధనాని శ్రీరామమూర్తి, సలాది రామచంద్రరావు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, మానెం వాసు, ఉనికెల ప్రసాద్ పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది
ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు ఎన్.టి.ఆర్. కాలనీ, వార్డు నెం.1, డోర్ నెం. 2-44/5రు కాపురస్తులు మంత్రి సాయిబాబా, S/o మంత్రి తులసి ఆనందరావు, వయస్సు 35 సం.రం.లుకు సంబంధించిన నా పాస్‌పోర్ట్ నెం.K7116540 గల నెంబర్ పాస్‌పోర్ట్ తేది.10.12.2025 వ తేదీన మా ఇంటి నుండి ఫైర్ స్టేషన్ సెంటర్‌లో జిరాక్స్ తీసుకొనుటకు బైక్ పై వెళ్తుండగా పడిపోయినది. ఎంత వెతికినా కనబడలేదు. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరు.
సంప్రదించండి: 91008 02799

లైవ్ పెయింటింగ్‌కు బన్నీ ఎంపిక

పాఠశాల ప్రధానోపాధ్యాయిని పితాని ఇందిర

మొగల్తూరు: లైవ్ పెయింటింగ్‌కు తమ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపిక అయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయిని పితాని ఇందిర బుధవారం తెలిపారు. నరసాపురం గ్రామీణ మండలం పిఎం లంకలో ఈనెల 28న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సందర్శన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న లైవ్ పెయింటింగ్‌లో మండలంలోని కేపీ పాలెం గ్రామంలో ఉన్న జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న మల్లాడి బన్నీ పాల్గొన్నారని ఇందిరా తెలిపారు. ఇటీవల మొగల్తూరులోని పెన్మెత్స రంగరాజు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన లైవ్ పెయింటింగ్‌లో ప్రథమ స్థానంలో బన్నీ నిలిచాడన్నారు. వందేమాతరం గీతాలాపనలతో పాఠశాలకు చెందిన విద్యార్థినిలు బండారు మహి, బొక్క జ్ఞాన దీపిక, ఆకన నాగలక్ష్మి, గుబ్బల ప్రిస్కిల్లా ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఇందిరా, పాఠశాల సిబ్బంది అభినందించారు. పిఎం లంకలో నిర్వహించే లైవ్ పెయింటింగ్‌లో బన్నీ, వందేమాతరం గీతాలాపనలో విద్యార్థులు పాల్గొన్నారని హెచ్ఎం తెలిపారు.

CHANGE OF NAME
I, **THOTA RAMADEVI** (New Name) **W/o THOTA RAMAKRISHNA**, Flat No. 107, Virupaksha Homes, Beside Viswakavi School, Chinamiram Village,Bhimavaram Mandal, W.G.Dist - 534204, A.P, I have changed my name from **RAMALAKSHMI KATREDDI** (Old Name) to **THOTA RAMADEVI** (New Name). Henceforth all my documents and correspondence will be continue with my new name as **THOTA RAMADEVI** for all purposes.

కెరియర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

పాలకొల్లు : స్థానిక చాంబర్స్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరియర్ గైడెన్స్‌పై బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. డైరెక్టర్, హెచ్ఆర్‌డి సెంటర్, శ్రీవైఎన్ కళాశాల ప్రొఫెసర్ సిహెచ్.శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా విచ్చేసారు. ఈయన మాట్లాడుతూ నేడు ప్రపంచ యావత్తు ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. కానీ విద్యార్థుల్లో నిరంతరం అభ్యాసన, లెర్నింగ్ స్కిల్స్, కాన్సిస్టెన్సీ ఉండాలని, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను సాధన ద్వారా అభ్యసించడం, భవిష్యత్తుపై గురిపెట్టడం, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులమని ఆత్మ నూన్యతను వదిలి సాంకేతిక నైపుణ్యం, అన్ని రకాల బలహీనతలను ఓవర్ కమ్ చేయుట లాంటి పద్ధతులను అనుసరించి తాము సాధించాల్సిన ఉద్యోగ ప్రయత్నాలను సాధించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు విపులంగా సమాధానం ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడారు. ప్రొఫెసర్ సిహెచ్.శ్రీనివాస్ రావుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కెవిఆర్.నరసింహారావు, సెక్రెటరీ కె.సీతారామరాజు, ట్రెజరర్ ఆర్. ప్రవీణ్ భాను, అకాడమీ అడ్వైజర్స్ డాక్టర్ ఎబిఎస్.మూర్తి, నందుల సీతారామరావు, ఆధ్యాపకులు ప్రసన్న నాగదేవి, రాము, జానకీరామయ్య, రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

నరసాపురం: మండలంలోని యర్రంశెట్టి వారి పాలెం గ్రామంలో బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. స్కూల్ విద్యార్థులు దీనిపై అవగాహన కల్పిస్తూ గ్రామ సెంటర్లో ప్రదర్శన చేశారు. ఎక్కడ ఏ షాపుల్లో కొనుగోలు చేసినా విధిగా బిల్లులు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. ఇటు అమ్మే షాపు యాజమాని కూడా తప్పనిసరిగా కొన్న వస్తువులకు రశీదులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వైవీస్ నాగముత్యామాంబ, మాజీ ఎఎంసి ఛైర్మన్ వైఎస్.బాబులు, హెచ్ఎం శ్రీనివాస్, శ్యామ్‌లు పాల్గొనారు.

రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

మాజీ సర్పంచి విజయ రంగారావు డిమాండ్

నరసాపురం: నరసాపురం పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో కాంట్రాక్ట్ పద్ధతిపై నెలకొల్పిన భోజనశాలలో ఆహార పదార్థాలు అధ్వానంగా ఉన్నాయని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మాజీ సర్పంచి కూనపరెడ్డి వీర వెంకట విజయ రంగారావు పేర్కొన్నారు. గత కొద్ది రోజులుగా అనేకమంది తనకు చరవాణి ద్వారా ఆసుపత్రి ప్రాంగణంలో నెలకొల్పిన భోజనశాల వద్ద టిఫిన్, భోజనాలు నాసిరకంగా ఉంటున్నాయని, కేవలం ధనార్జనే ధ్యేయంగా ఈ భోజనశాలలను నిర్వహిస్తూ రోగులకు నాణ్యమైన, శుభ్రతతో కూడిన ఆహారం అందించడంలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఆసుపత్రి ప్రాంగణంలోనే వంటలు వండే నిర్వాహకులు నిర్లక్ష్య ధోరణిని అవలంబించడం దారుణమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళతానని కూనపరెడ్డి వీర వెంకట విజయ రంగారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే గతంలో ఆహార ప్యాకెట్లు స్థానికంగా ఉండే ప్రముఖ భోజనశాల నుండి వచ్చేవి అని, నాణ్యత, రుచి, సుచితో కూడిన ఆహార పదార్థాలు లభించేవని, ఇప్పుడు ఆ పద్ధతి లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకు వచ్చే రోగులకు పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు సరైన సౌకర్యాలు లేవంటూ బయట ప్రాంతాలకు రోగులను పంపడం విచారకరమని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులు పరిగణలోకి తీసుకుని పూర్తిస్థాయి వైద్య పరీక్షలు అందుబాటులో ఉంచాలని కోరారు.

సైన్స్ ఫెయిర్‌లో రాయకుదురు విద్యార్థులకు ప్రథమ స్థానం

వీరవాసరం : ఈనెల 23, 24 తేదీల్లో విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో రాయకుదురు విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనకు ప్రథమ స్థానం లభించినట్లు ప్రధానోపాధ్యాయుడు కానుకొలను శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. మండలంలోని రాయకుదరు జిల్లా పరిషత్ ప్లస్ విద్యార్థులు జి.సాయిసుజిత్, డి.జయసాయి శ్రీనివాస్, గణేష్‌లు నీటి సంరక్షణ విభాగంలో ఎడారిలో మంచును సాంద్రీకరించి ఆ నీటిని తాగునీటి అవసరాలకు ఎలా ఉపయోగించుకోవచ్చు తెలిపే ప్రాజెక్ట్ ప్రదర్శన వీరిని ప్రథమ స్థానంలో నిలబెట్టింది. వీరు ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ కృష్ణారెడ్డి ద్వారా ప్రథమ బహుమతి అందుకున్నారు. ఇదే ప్రదర్శన ఈ ఆబ్జెక్ట్ రాష్ట్రీయ బాల విజ్ఞాన ప్రదర్శనకు, సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ ప్రాజెక్టు ప్రదర్శనకు విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరించిన ఉపాధ్యాయులు పి.గజేంద్రగట్కర్, నాగరాణిలకు, డిఇఒ నారాయణ, ఉప విద్యాశాఖాధికారి ఎన్.రమేష్, ఎంఇఒ ఎం.శ్రీమన్నారాయణ, సర్పంచి గెడ్డం భారతీభాస్కరరావు, ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని చంద్రశేఖర్, జెడ్‌పిటిసి గుండా జయప్రకాష్‌నాయుడు, వైస్ ఎంపిపి అడ్డాల రాము, ఎంపిటిసి కడలి నెహ్రూ అభినందించారు.

PUBLIC NOTICE
Under the instructions of my client M/s.Shriram Finance Ltd. Aswaraopeta Branch Rep. by its Branch Manager it is stated that Smt.Gutti Padma, D/o.Gutti Sarasaiah, 39 Yrs, R/o.Jeelakarragudem Village, Guntupalli Revenue village, Kamavarapukota Mandal, Eluru District, is creating mortgage against her property shown below as security for the proposed trade loan. If any body having any objection, they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.
SHEDULE OF THE PROPERTY
Vacant house place of an extent of 169.4 Sq yards or 140.60 Sq. Meters in R.S.No.102-11 bearing Door No.5-76 situated at Jeelakarragudem village, Guntupalli Revenue village, Kamavarapukota Mandal, Eluru District bounded by :
EAST : Place of sri Raja Raghava Raju Yerram Raju
SOUTH : Place of Yeddanapudi Linga Raju
WEST : Place of Guthi Balaiah
NORTH : Mee Thaluku Stalam mariyu daari
P.GANESH BABU
Kothagudem Adocate, Kothagudem
Dt.24-12-2025 Cell: 98492 46278

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT & SESSIONS JUDGE AT ELURU
E.P.609/2025
A.C.P.No.CIFCO/HL/250/2024
బిట్వీన్ :
చోళ మండలం ఇన్వెస్ట్‌మెంట్స్ & ఫైనాన్స్ కంపెనీ లి., ...DHR/పిటిషనర్
&
మాడపాటి గంగాధరరావు ...JDR/రెస్పాండెంట్
పై నంబరు గ్రంథంలో JDR 1/R1 మాడపాటి గంగాధరరావు, S/o.వెంకటేశ్వర రావు, D.No.5-58, పోతునూరు గ్రామం, దెందులూరు మండలం అనువారికి నోటీసులు అమలు కొరకు పైకోర్టు వారి ఎదుట ది.31-12-2025 తేది ఉదయం గం.10.30 ని॥లకు స్వయంగా గాని లాయర్ గారి ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అంబటి మణికుమార్
అడ్వకేట్, ఏలూరు.
సెల్ : 9441640035

గౌరవనీయ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం ముందు
గ్రౌండ్ & 1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.
Goverment Of India
ఓ.ఏ. 1119/2025
బిట్వీన్
బ్యాంక్ ఆఫ్ బరోడా, బాపులపాడు బ్రాంచి, హనుమాన్ జంక్షన్, కృష్ణాజిల్లా, ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి ...దరఖాస్తుదారు బ్యాంక్
మరియు
శ్రీమతి మద్దాల వెంకట లక్ష్మి ...డిఫెండెంట్
శ్రీమతి మద్దాల వెంకట లక్ష్మి, భర్త: ఎం. దుర్గా ప్రసాద్, డి.నెం: 10-54, శ్రీరామ్ నగర్, 4వ రోడ్డు, శనివారపుపేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534003. **(ఏకైక ప్రతివాది)**
ఏకైక ప్రతివాదికి పత్రికా ప్రచురణ ద్వారా సమన్లు జారీ చేయుటకు ప్రత్యామ్నాయ సర్వీస్
దరఖాస్తుదారు బ్యాంక్ మీపై ఋణాల రికవరీతో పాటు ప్రస్తుత మరియు భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఉపశమనాల రికవరీ కోసం, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలకు చెల్లించవలసిన ఋణాల రికవరీ చట్టం, 1993 లోని సెక్షన్ 19 క్రింద ఈ ట్రిబ్యునల్‌లో దరఖాస్తును దాఖలు చేసింది.
ఈ దావాకు సమాధానం ఇవ్వడానికి మీరు **ది.05.01.2026 నాడు ఉదయం 10.30** గంటలకు లేదా ఆ తరువాత ట్రిబ్యునల్ సౌలభ్యం ప్రకారం వెంటనే ట్రిబ్యునల్ ముందు హాజరై, లిఖితపూర్వక వాంగ్మూలాన్ని దాఖలు చేయవలసిందిగా ఇందుమూలంగా మీకు సమన్లు జారీ చేయడమైనది.
మీరు ఏవైనా డాక్యుమెంట్లను దాఖలు చేయదలిస్తే, మీరు వాటిని లిఖితపూర్వక వాంగ్మూలంతో పాటు ఒక జాబితాతో దాఖలు చేయవచ్చు.
మీరు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది/ప్లీడర్ ద్వారా ట్రిబ్యునల్ ముందు హాజరైనప్పుడు, మీ రిజిస్టర్డ్ చిరునామాను మరియు హాజరు మెమోను తప్పనిసరిగా దాఖలు చేయాలి.
పై పేర్కొన్న రోజున మీరు హాజరుకావడంలో విఫలమైతే, మీరు లేకుండానే విచారణ జరిపి తీర్పు ఇవ్వబడుతుందని గమనించగలరు.
నా చేతుల మీదగా మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో ది.01.12.2025 తేదీన ఇవ్వబడింది.
సమన్లు జారీ చేసే అధికారం
అధీకృత అధికారి సంతకం

ప్రకటన
మా క్లయింటు గంగానమ్మ టవర్స్, గంగానమ్మ గుడివెనుక, గొల్లపూడి విజయవాడ, రూరల్ మండలం, కాపురస్తులు శ్రీ మానికొండ రమేష్‌బాబుగారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా... ఈ దిగువ ఐటం నెం. 1 టు 4 దాఖల షెడ్యూలు ఆస్తులను మా క్లయింటు ఈ క్రింద తెలిపిన రిజిష్టర్ విక్రయ దస్తావేజుల ద్వారా వారి పేరున క్రయం పొందియున్నారని తెలిపియున్నారు.

ఐటం నెం	దస్తావేజు తేది	దస్తావేజు నెం.	సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు
1.	20-01-2009	125 / 2009	నూజివీడు
2.	19-12-2005	5466 / 2005	కంచికచర్ల
3.	19-12-2005	5467 / 2005	కంచికచర్ల
4.	30-11-2006	5646 / 2006	నూజివీడు

మా క్లయింట్ పైన తెలిపిన 4 ఒరిజినల్ దస్తావేజులను తన బ్యాగ్‌లో పెట్టుకొని తన బైకు పైన విజయవాడ, స్వాతి సెంటర్, భవానిపురం వద్దగల ఫొటోస్టాట్ సెంటర్ నందు ఫొటోస్టాట్ తీయించుకొని ఇంటికి తిరిగి వచ్చుచుండగా దారిలో సదరు ఒరిజినల్ దస్తావేజులు గల బ్యాగ్ ఎక్కడో జారిపడిపోయినది. మా క్లయింట్ ఫొటోస్టాట్ సెంటర్ వద్దకు వెళ్ళి పరిసరాలలో విచారించినప్పటికి సదరు బ్యాగ్ కనిపించలేదు. కావున పై నెంబరుగల ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనను దొరికిన ఎడల మాకు గాని మా క్లయింటుకుగాని అందజేయవలసినదిగా కోరుచున్నాము. కావున షెడ్యూల్ ఆస్తులపై దస్తావేజు ద్వారా ఎవరైనను మా క్లయింటు ప్రమేయము లేకుండా ఏవైనా లావాదేవీలు జరిపిన ఎడల అవి చట్టరీత్యా చెల్లనేరవు మరియు మా క్లయింటును బైండు చేయజాలవని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.
షెడ్యూల్
ఐటం నెం. 1: ప్రస్తుత ఏలూరు జిల్లా (లోగడ కృష్ణాజిల్లా) నూజివీడు సబ్-రిజిస్ట్రార్ ఇలాకా, ఆగిరిపల్లి రెవెన్యూ మండలం, నూగొండపల్లి గ్రామము దాఖల ఆర్.యస్.నెం. 157/3 దాఖల, ఫ్లాట్ నెం 1 దాఖల చ॥గ॥ 398.27 ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** అ. 30లు వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** ప్లాటు నెం. 2 దాఖల ఆస్తి హద్దు; **పడమర:** సర్నాల పరశురామయ్య వగైరాల భూమి; **ఉత్తరం:** విజయవాడ-ఆగిరిపల్లి ఆర్ అండ్ బి రోడ్డు.
ఐటం నెం.2: ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా (లోగడ కృష్ణాజిల్లా) కంచికచర్ల సబ్-రిజిస్ట్రార్ ఇలాకా, పరిటాల గ్రామము దాఖల ఆర్.యస్.నెం. 544/2 దాఖల, ఫ్లాట్ నెం 32 దాఖల చ॥గ॥ 100 ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** మాచే వదలబడిన రోడ్డు హద్దు; **దక్షిణం:** ప్లాటు నెం. 33 హద్దు; **పడమర:** ప్లాటు నెం. 42 హద్దు; **ఉత్తరం:** ప్లాటు నెం. 31 హద్దు;
ఐటం నెం.3: ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా (లోగడ కృష్ణాజిల్లా) కంచికచర్ల సబ్-రిజిస్ట్రార్ ఇలాకా, పరిటాల గ్రామము దాఖల ఆర్.యస్.నెం. 544/2 దాఖల, ఫ్లాట్ నెం 4 దాఖల చ॥గ॥ 100 ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** మాచే వదలబడిన రోడ్డు హద్దు; **దక్షిణం:** ప్లాటు నెం. 5 హద్దు; **పడమర:** ప్లాటు నెం. 21 హద్దు; **ఉత్తరం:** ప్లాటు నెం. 3 హద్దు;
ఐటం నెం. 4: ప్రస్తుత ఏలూరు జిల్లా (లోగడ కృష్ణాజిల్లా) నూజివీడు సబ్-రిజిస్ట్రార్ ఇలాకా, నూజివీడు మున్సిపాలిటీ పరిధిలో చేరిన నూజివీడు పట్టణము, దాఖల ఆర్.యస్.నెం. 399, 400, 401 మరియు 798, ఎల్.పి. నెం. 60/06/జి లోని ప్లాట్ నెం. 1 దాఖల చ॥గ॥ 273.5 ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** ప్లాను దాఖల అ. 40లు వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** ప్లాను దాఖల ప్లాటు నెం. 2 దాఖల; **పడమర:** ప్లాను దాఖల చూపబడిన ఖాళీ స్థలము; **ఉత్తరం:** మండలపరిషత్ పాఠశాల స్థలము.
ఇట్లు: **డి.పి. రామకృష్ణ, జి. రామారావు, డి. పృథ్వీ.** న్యాయవాదులు
డో.నెం. 59-5-2, ఐ.టి.ఐ. బస్టాప్ లైన్, అశోక్ నగర్, విజయవాడ-10 ✆ 98490 82858

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO.1444 OF 2022
Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff
And
D1 Sri K. Bala Krishna (Died)& another
D2. Smt. Kannikanti Kanaka Durga W/o. Late Sri K.Bala Krishna, aged not known to the plaintiff but major, R/o. D.No.5-101, Tukkuluru, Nuzivid-521201, A.P. ...Defendants
The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,76,355.02 Ps. (Rupees One Lakh seventy six Thousand three Hundred fifty five and Two Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to **23-01-2026** for your appearance in person or through duly appointed Advocate at **10-30**A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony, Moosarambagh, Hyderabad-500 036

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి కోర్టు జూనియర్ డివిజన్, భీమవరం
I. A. NO. 832/2025
O.S.No.398/2025
Between:
వాది/పిటిషనర్ : కాసాని సత్యనారాయణ, S/o.ధర్మరావు, వయస్సు 79 సంవత్సరములు, R/o.D.No.26-15-69, అన్నగారి చర్చి ఎదురుగా, ST కాలనీ బలుసుమూడి, భీమవరం-534202, భీమవరం మండలం, ప.గో.జిల్లా.
ప్రతివాది/రెస్పాండెంటు: నందమూరి మురళీ నగేంద్ర వెంకట సత్య వరప్రసాద్, S/o.శ్రీ హరి ఉదయ భాస్కర మోహనరావు, వయస్సు 55 సం॥ములు, R/o.D.No.12-4-44, 17th ward, గునుపూడి, భీమవరం-534201, భీమవరం మండలం, ప.గో.జిల్లా.
పై నెంబరు పిటిషనర్/దావాలో ప్రతివాది/రెస్పాండెంటు అయిన మీకు కోర్టు నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీకు అందని దర్మిలా శ్రీకోర్టు వారు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసును వేసి ఉన్నారు. పై నెంబరు పిటిషనర్/దావా ది.06-01-2026 తేదికి వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఉదయం గం.10.00 ని॥లకు పైకోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను వినిపించ వల్సిందిగా లేని ఎడల మీ పరోక్షము నందు మీకు వ్యతిరేకముగా విచారణ జరుగును.
వాయిదా తేది: 06-01-2026
వాది తరుపు న్యాయవాదులు
N.V.P.Seshasayi, K.B.R.Sekhar, K.V.Sainath. Cell: 9391987799

మహారాజశ్రీ మూడవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు
O.S.No.185/2025
బిట్వీన్ :
కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ రిప్రజంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, ఏలూరు ...వాది
మరియు
కోడూరి వెంకట సుబ్బారావు మరియు వగైరాలు ...ప్రతివాదులు
పై నెంబరు గ్రంథమును వాది బ్యాంకు, ప్రతివాదులపైన రూ.3,51,161/-లకు వడ్డీతో సహా డిక్రీ ఇప్పించమని పైకోర్టు వారిని కోరుచూ దాఖలు చేసియున్నారు. దానిపై 1,3 ప్రతివాదులు అయిన **1వ ప్రతివాది :** కోడూరి వెంకట సుబ్బారావు, S/o.అచ్యుతరామయ్య, D.No.5-49/2, ఓల్డ్ రైస్‌మిల్, వేగివాడ గ్రామం, పెదవేగి మండలం, ఏలూరు జిల్లా.
3వ ప్రతివాది : మిండ శ్యాంబాబు, S/o.సుదర్శనమ్, D.No.2-14, పంచాయతి ఆఫీసు దగ్గర, వేగివాడ గ్రామం, పెదవేగి మండలం, ఏలూరు జిల్లా.
అనువారలకు ఏవిధమైన అభ్యంతరములు ఉన్నఎడల ది.16-1-2026వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.
అట్లూరి పవన్ కుమార్
ఏలూరు న్యాయవాది, ఏలూరు.
తేది.22-12-2025 సెల్: 9848837162

మహారాజశ్రీ 5వ జిల్లా అదనపు న్యాయస్థానం, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు
E.P.No.557/2025
in
ARB Case No.ARC/FSBFL/2395/2024
(On the file of Arbitral Triunal of Justice of Thiru G.Kumanan, Villivakkam, Chennai, Tamil Nadu)
Between:
M/s.Five Star Business Finance Limited Represented by it's Authorized Signatory ...Petitioner/DHR
And
1.Karuturi Jayalakshmi & Others ...Respondents/JDR's
పై నెంబరు E.P లో 1వ ప్రతివాది / 1st JDR అయిన్న కారుటూరి జయలక్ష్మి, W/o.బాలస్వామి, హిందు, నివాసం డోరునెం. 4/2, అంబేద్కర్ సెంటర్, జలపావారిగూడెం, కామవరపుకోట మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్.534449 అనువారికి కోర్టు సమన్లు అమలు కానందున శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం 31-12-2025 ఉదయం 10.30 గంటలకు పైకోర్టులో మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేనియెడల సదరు విషయమై మీకు పరోక్షంగా విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది. ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గొర్రెల సతీష్ (GSKN)
అడ్వకేట్, Autodidact Law Chamber, గాంధీనగర్, ఏలూరు, ఏలూరు జిల్లా.
సెల్: 9848611998

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి కోర్టు జూనియర్ డివిజన్, భీమవరం
O.S.No.398/2025
Between:
వాది : కాసాని సత్యనారాయణ, S/o.ధర్మరావు, వయస్సు 79 సంవత్సరములు, R/o.D.No.26-15-69, అన్నగారి చర్చి ఎదురుగా, ST కాలనీ బలుసుమూడి, భీమవరం-534202, భీమవరం మండలం, ప.గో.జిల్లా.
ప్రతివాది: నందమూరి మురళీ నగేంద్ర వెంకట సత్య వరప్రసాద్, S/o.శ్రీ హరి ఉదయ భాస్కర మోహనరావు, వయస్సు 55 సం॥ములు, R/o.D.No.12-4-44, 17th ward, గునుపూడి, భీమవరం-534201, భీమవరం మండలం, ప.గో.జిల్లా.
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు నుండి ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినను మీకు అందని దర్మిలా శ్రీకోర్టు వారు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసును వేసి ఉన్నారు. పై నెంబరు దావా ది.06-01-2026 తేదికి వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఉదయం గం.10.00 ని॥లకు పైకోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను వినిపించ వల్సిందిగా లేని ఎడల మీ పరోక్షమునందు మీకు వ్యతిరేకముగా విచారణ జరుగును.
వాయిదా తేది: 06-01-2026
వాది తరుపు న్యాయవాదులు
N.V.P.Seshasayi, K.B.R.Sekhar, K.V.Sainath. Cell: 9391987799

వేలం ప్రకటన
మహారాజశ్రీ భీమవరం మొదటి అదనపు తరగతి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.13/2024 in O.S.No.193/2020
DHR: మచ్చ అప్పన్న
JDR : ఇళ్ళా త్రిమూర్తులు
ది.05-01-2026వ సం.రం తేదీన ఈ నెంబర్ JDR తాలుకు యి దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని పై కోర్టులో ఉదయం 10-30 ని॥లకు పైకోర్టు వారు వేలం జరిపెదరు. కావలసినవారు సదరు వేలములో పాల్గొని వేలం పాట పాడుకొనవలెను.
వేలం కావలసిన E.P షెడ్యూల్ దాఖలా ఆస్థి వివరం
SCHEDULE
W.G.Dt., Bhimavaram SRO, Goraganamudi Panchayat area, Goraganamudi Village, Palakoderu Mandal, an extent of 113.43 Sq Yds in RCC roofed building bearing D.No.4-1 in R.S.No.238 of Goraganamudi Palem, is bounded by :
East:House and site of Illa Rambabu,
West : House and site of Illa Yedukondalu,
North: Joing Fresh water Tank,
South : Joint Lane.
Approximate Value of DHR : Rs.4,00,000/-
Court Field asst. Value : Rs.15,00,000/-
K.V.Ramesh
Pennada, Advocate for D.H.R.
Cell: 9440386068